

ప్రత్యామ్నాయ భూములను చూపాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ ఏపీ లోకాయుక్త తీర్పు మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యామ్నాయ భూములను చూపాలని వి.కోట మండలం మల మహానాడు అధ్యక్షులు మునిరత్నం అన్నారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1973లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 73మంది పేదలకు ప్రభుత్వం భూములు ఇచ్చిందని చెప్పారు. అయితే గత, ప్రస్తుత పాలకులు ఆ భూములని స్వాదీనం చేసుకున్నారని వాపోయారు. దీనిపై లోకాయుక్తను ఆశ్రయించగా తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందన్నారు. జిల్లా అధికారులు పేదలకు భూములను పంపిణీ చేయాలని కోరారు.

నగరిలో పరిస్థితి ఉద్రిక్తత

- టిడిపి, వైసీపీల మధ్య ఘర్షణ
- 38 మందిపై కేసులు
- స్వల్ప లాఠీఛార్జి



మంత్రి రోజా ఇంటిలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్న టిడిపి మహిళా నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం పుత్తూరులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ మంత్రి రోజాపై నగరి నియోజకవర్గంలోని భూములను కబ్జా చేసి అమ్ముకుంటుందని, ఇసుక, గ్రావెల్, రేషన్ బియ్యం, లిక్కర్ అక్రమంగా అమ్ముకుంటున్నారని, రోజా కుటుంబసభ్యులు పెత్తనం చలాయిస్తూ నియోజకవర్గంలోని ఐదు మండలాల తహశీల్దారుల ద్వారా లంచం తీసుకొని వాటా పంచుకుంటున్నారని ఆరోపించారు. లోకేష్ ఆరోపణపై మంత్రి రోజా మాట్లాడుతూ తన కుటుంబ సభ్యులు తన రాజకీయ ఎదుగుదలకు అండదండగా ఉండారే తప్ప రాజకీయాల్లో వారి జోక్యం లేదని తన కుటుంబ సభ్యుల మీద అసత్య ఆరోపణలు చేసిన లోకేష్‌ని చెంప మీద కొడతానని, దమ్ము, ధైర్యం ఉంటే తన ఇంటికి రావాలని సవాల్ విసిరారు. లోకేష్ మీద సవాల్ విసిరిన నేపథ్యంలో నగరి మాజీ ఎంపీపీ, రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి మీరా పార్లమెంటు అధ్యక్షురాలు అరుణ ఆధ్వర్యంలో దాదాపు పది మంది మహిళలు నగరి పోలీసులను పక్కదారి పట్టించి మంత్రి రోజు ఇంటిలోకి చొరబడ్డారు. వీరిని పోలీసులు అరెస్టు చేసి నగరి పోలీస్‌స్టేషన్ తరలించారు. తమ మహిళా నాయకురాళ్లను అరెస్ట్ చేసారాన్న తెలుసుకున్న టీడీపీ శ్రేణులు, నాయకులు పెద్దఎత్తున పోలీస్ స్టేషన్లోకి వచ్చి తమ పార్టీ వాళ్ళను చూపించాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో 38 మంది టిడిపి నాయకులపై కేసు నమోదు చేయడంతోపాటు 11 మంది అదుపులోకి తీసుకున్నారు. ఇంతలోనే మంత్రి రోజా ఇంటిలోకి టిడిపి మహిళా నాయకులు వచ్చారని తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, కార్యకర్తలు దాదాపు 1000మంది పోలీస్‌స్టేషన్‌లో టిడిపి నాయకులతో ఘర్షణ పడ్డారు. నగరి ఇన్స్పెక్టర్ శ్రీనివాసంతి జోక్యం చేసుకుని ఇరు వర్గాల మధ్య చర్చలు జరిపి పోలీస్‌స్టేషన్ నుంచి పంపించేశారు. అయితే పోలీస్ నుంచి బయటవెళ్లాక టిడిపి, వైసీపీ శ్రేణులు నినాదాలు ప్రతినిధులు చేసుకుంటూ ఘర్షణ వాతావరణాన్ని సష్టించారు. వివాదం ముదరడంతో నింద్ర, విజయపురం మండలాలకు సంబంధించిన ఎస్సైలు, సీఐలతోపాటు స్పెషల్ పార్టీని రంగంలోకి దించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పట్టణంలో అధికార, ప్రతిపక్షపార్టీ నాయకుల ఘర్షణతో భయానక వాతావరణం మధ్య ఏంజరుగుతుందో తెలియక స్థానికులు అయోమయానికి గురయ్యారు.


యువగళంకు బ్రహ్మారథం

- నాగలాపురంలో ఇసుక దోపిడి అరికట్టాలి
- బహిరంగసభలో నారా లోకేష్



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి- పిచ్చాటూరు (తిరుపతి జిల్లా): వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ.. ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ అడుగడుగునా నీరాజనాలు అందుకుంటూ.. సమస్యలు పరిష్కరం లక్ష్యంగా హామీలు ఇస్తూ.. ఆప్యాయత పలికరింపుతో ముందుకు సాగుతోంది టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర. మంగళవారం నారాయనవనం మండలం నుంచి పిచ్చాటూరు మండలంలోని ప్రవేశించిన నారా లోకేష్‌కు సత్యవేడు టీడీపీ ఇంచార్జి హెలెన్, నాయకులు గజామాలాలతో స్వాగతం పలికారు. ప్రజలు నారా లోకేష్ మా అబ్బాయి పాదయాత్రతో రాటు తేలేడు అంటూ మహిళలు హారతులు పడుతూ బ్రహ్మారధం పడుతున్నారు. దీంతో పసుపు దళం నూతనోత్సాహంతో పాదయాత్రలో ముందుకు కొనసాగుతున్నారు. సాయంత్రం 4 గంటలకు కీలపూడిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో నారా లోకేష్ ప్రసంగించారు. సమస్యలన్నీ పరిష్కారమై అభివద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు. టీడీపీ కంచుకోటగా ఉన్న సత్యవేడు నియోజకవర్గంలో ఓటమి ఎదుర్కొన్నామని, ఈ ఎన్నికల్లో టిడిపి నాయకులు ఏకతాటిపైకి నిలిచి టిడిపి విజయనికి కషిచేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీ కంచుకోట చెక్కుచెదరలేదని నిరూపించాలని టీడీపీ శ్రేణులుకు పిలుపునిచ్చారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ప్రకతి వనరులు దోచుకున్నారంటూ మండిపడ్డారు. వీరప్పన్ తరహాలో ఎక్కడైనా.. ఏమైనా.. దోచుకు దాచుకో.. అన్న సిద్ధాంతంతో సైకో ప్రభుత్వం వ్యహరిస్తున్నదని అన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి 18 నెలలుగా ఇసుకదోపిడీ చేస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇసుక అక్రమ రవాణాపై విచారణ చేపట్టాలన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక ట్రిప్పర్ రూ.10వేలకు దొరికితే నేడు వైసిపి ప్రభుత్వం హయాంలో లక్ష రూపాయల విక్రయిస్తున్నారు. సామాన్యుడు ఇసుక కొనే పరిస్థితి లేదన్నారు. నాగలాపురం మండలం సురుటిపల్లి నదనం బయట కోడియం బెడు వద్ద అక్రమ ఇసుక రవాణా చేస్తూ కోట్లు దోచుకుంటున్నారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి కనుసన్నల్లోనే ఇసుక గ్రావెల్ దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. జగన్‌ది అధికార బలం అయితే.. మనది యువగళం అని వ్యాఖ్యానించారు. నాడు ఎన్నికల సమయంలో జగన్ రెడ్డి మద్యం నిషేధం దశవారీగా అమలు చేసి అక్కచెల్లెమ్మలు వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెపాపరని, అయితే నేడు ప్రభుత్వం దశలవారీగా మద్యం దుకాణాలు పెంచుకుంటూ పోతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో నాలుగు చెరకు ప్యాక్టరీలు చెరుకు క్రాసింగ్ చేసేవని, నేడు ప్యాక్టరీలు మూతపడేలా చేసి రైతులకు బకాయిలు చెల్లించకుండా తిప్పించుకుంటున్న ప్యాక్టరీ యజామాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ధరస్థిరీకరణ చేసి రైతులకు ప్రత్యకనిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర ఇస్తామని చెప్పి నేడు రైతులకు గిట్టుబాటు ధర పక్కన పెడితే కనీసం చెరకు కటింగ్ చేసుకొనే పరిస్థితులు లేవని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భానుప్రకాష్, సత్యవేడు ఇంచార్జ్ హెలెన్, మాజీ ఎమ్మెల్యే హేమలత, జెడి రాజశేఖర్, పద్మనాభ రాజు, ఇలగోవన్ రెడ్డి, తిరుమలరెడ్డి, సతీష్ నాయుడు, పాల్గొన్నారు.



బకాయిలను ఇప్పించాలని లోకేష్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతన్నలు

20వ రోజు పాదయాత్ర షెడ్యూల్ వివరాలు

బుధవారం సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం ఉదయం 8.15 గంటలకు కీలపూడి (పిచ్చాటూరు మండలం) విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుది. 8.30 గంటలకు ఎస్సి సామాజికవర్గంతో ముఖాముఖి సమావేశం. 11 గంటలకు పిచ్చాటూరులో స్థానిక నాయకులతో మాటామంతీ. అరణియార్ ప్రాజెక్టు అభివద్ధిపై చర్చ, 12.50 గంటలకు వెంకటరెడ్డి కండ్రిగలో మధ్యాహ్నం భోజనం విరామం 1.40 గంటలకు వెంకటరెడ్డి కండ్రిగలో మహిళలతో మాటామంతీ. 3.40గంటలకు కెవిబి.పురం మండలం మిద్దికండ్రిగలోకి పాదయాత్ర ప్రవేశం. స్థానిక లీడర్లు స్వాగతం ఏర్పాట్లు 4.30గంటలకు ముత్తరాశి కమ్యూనిటితో సమావేశం. 5.20గంటలకు బంగారంమ్మ ఆలయం వద్ద ప్రత్యక పూజలు. 5గంటలకు కీలపూడి (పిచ్చాటూరు మండలం)లో బహిరంగసభలో ప్రసంగం. 6.50గంటలకు సదాశివపురంలో వగత్తూరు పంచాయతీ ప్రజలతో మాటామంతి. 7.50గంటలకు రాయిపేడు విడిది కేంద్రంలో రాత్రి బస.

క్యాన్సర్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఓ శ్రీహరి



ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ శ్రీహరి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: క్యాన్సర్ రైతు సమాజం కోసం కృషి చేయాలని ఇన్‌ఛార్జి డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ శ్రీహరి పిలుపునిచ్చారు. క్యాన్సర్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సత్యనారాయణపురం అర్బన్ హెల్త్ సెంటర్ నుంచి ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ క్యాన్సర్‌కు కారకాలైన డ్రగ్స్, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. మెరుగైన సమాజం కోసం కషి చేసేలా ప్రతిఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ లోకేష్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్లకు ఇచ్చే తాయిలాలపై దృష్టి పెట్టండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో కొందరు అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా గిఫ్టులు అందిస్తున్నారని ఎన్నికల నిబంధనల మేరకు ఓటర్ల ప్రలోభపెట్టడం చట్టరిత్యా నేరమని అధికారులు దృష్టిపెట్టి ఎక్కడిక్కడ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న వారిపై దృష్టిపెట్టి కట్టడి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరినారాయణన్, జేసి వెంకటేశ్వర్, డిఆర్‌ఒ రాజశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎంఎల్‌సి ఎన్నికల రాజకీయ పార్టీల సమావేశంలో సిపిఎం నుండీ పాల్గొన్న వాడ గంగరాజు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు గిఫ్టులపేరుతో నగదు, ఇతర వస్తువులను అందించేందుకు వేగంగా పావులు కదుపుతున్న అభ్యర్థుల అనుచరులపై అధికారులు ఓ కంట కనిపెట్టి కట్టడి చేయాల్సి ఉందన్నారు. తమ పార్టీ విజ్ఞప్తి మేరకు దొంగఓట్లను రద్దు చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, దొంగఓట్లు, ఎన్నికల నిబంధనావళికి విరుద్ధంగా ఏవైనా కార్యక్రమాలు జరుగుతుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మెయిల్ ద్వారా పంపినా స్పందిస్తామని కలెక్టర్ తెలిపారు.

16న సిఐటియు జిల్లా కమిటీ సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 16వ తేదీ స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి సురేంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కమిటీసభ్యులు, ఆహ్వానితులు పాల్గొన్నాలని కోరారు.

రెండో రోజూ మున్సిపల్ కార్మికుల రిలే దీక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. రెండో రోజు మోకాళ్ళపై నిలుచొని నిరసన వ్యక్తంచేశారు. గతంలో అనేకసార్లు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంహెచ్‌ఒల దృష్టికి తీసుకొచ్చినా పరిష్కరం కాలేదని ఎఐటియుసి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాపోయారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎఐటియుసి నాయకులు గోపినాథ్‌తో పాటు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జయశంకర్, సుగుణ, వినాయక, రమణి, చిరంజీవి, బుల్లెమ్మ, పరదేశి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఫేస్‌యాప్, బయోమెట్రిక్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట విఆర్‌ఏలు ధర్నా చేశారు. అనంతరంత విఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షులు కోదండ, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.చైతన్య ఆధ్వర్యంలో కలెక్టర్ ఎం.హరినారాయణన్‌కు వినపతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించడం జరిగింది. విఆర్‌ఏలకు బయోమెట్రిక్ నుండి మినహాయింపు ఇవ్వాలని, కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, రికవరీ చేసిన డిఎ తిరిగి చెల్లించాలని, ప్రమోషన్ ఇవ్వాలని, నామినీలను వీఆర్‌ఏలుగా నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకుంటే రాబోయే రోజులలో ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు పెరుమాళ్, దేవేంద్ర భద్ర, దేవరాజు, జీవరత్న, శ్రీనివాసుతో పాటు విఆర్‌ఏలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేస్తున్న వీఆర్‌ఏలు

ఎన్నికల నిర్వహణలో నిబంధనలు పాటించండి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎంఎల్‌సి ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వర్చువల్ విధానంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల మరియు స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు చిత్తూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.హరి నారాయణన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఈనెల 9న రాష్ట్రంలో శాసనమండలి ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఆమేరకు అధికారులు ఎన్నికల నిర్వహణకు సిద్ధమవ్వాలని సూచించారు. నోటిఫికేషన్ ఈనెల 16 నుండి విడుదల కానున్నదని నామినేషన్లు దాఖలు సమయం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందని అన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి డిపాజిట్ రూ.10వేలు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.5 వేలు అని సూచించారు. మార్చి 13న పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు ఉంటుందని పోలింగ్ కేంద్రాలకు అనుబంధంగా ఆక్జలరీ పోలింగ్ కేంద్రాల గుర్తింపు అనుమతి కోసం నివేదిక వెంటనే పంపాలన్నారు. మార్చి 16న జరిగే కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు, పోలింగ్ శిక్షణ పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రతిరోజు ఎన్నికల కమిషన్ సూచించే ఆదేశాలను అనుసరించాలని సూచించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించండి: కలెక్టర్

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ రాజకీయపార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్ సమావేశం నిర్వహించారు. జడ్పీసీఈఓ ప్రభాకర్‌రెడ్డి, చిత్తూరు ఆర్డీఓ రేణుక, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ పద్మజ, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి స్టేట్ సెక్రెటరీ సురేంద్ర కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి లోకేష్‌బాబు, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ చిట్టిబాబు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిర్దేశించుకున్న గడువులోగా జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ అనుప్పల్లి హౌసింగ్ కాలనీలో పర్యటించారు. లేఅవుట్‌లో జరుగుతున్న నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నాయి మార్చి 15 నాటికి పూర్తి చేయాల్సిన నిర్మాణాల్లో పురోగతి తదితర అంశాలపై అమినిటీ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బిఎల్ స్టేజీలో ఉన్న నిర్మాణాలను వేగవంతం చేయాలని, సమయం దగ్గర పడుతున్నందున పనులు నిరంతరాయంగా జరిగేలా చూడాలన్నారు. నిత్యం లబ్ధిదారులు, మేస్త్రీలలో సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయించాలన్నారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీడియో సమావేశం ద్వారా బండపల్లి, దొడ్డిపల్లి, తేనబండ, మంగసముద్రం హౌసింగ్ కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్, సూపర్వైజర్ అధికారులు, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ శ్రీధర్, ఏఈ శ్రీలత, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.



జగనన్న గృహనిర్మాణాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

వైభవంగా ముక్కంటి ధ్వజారోహణం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామి ధ్వజారోహణం వైభవంగా జరిగింది. సోమవారం కన్నప్ప ధ్వజారోహణాన్ని ప్రారంభించిన విషయం విదితమే. ఈ క్రమంలో మంగళవారం ఆలయంలోని స్వామివారి సన్నిధికి ఎదురుగా ఉన్న ధ్వజ స్తంభం వద్ద పూజారులు, వేదపండితులు హోమ పూజలు చేశారు. ధ్వజస్తంభానికి నాలుగు వైపులా దర్భ, పవిత్రమైన దుస్తులతోపాటు భక్తులు అందించిన చీరలను ధ్వజస్తంభానికి అలంకరించారు. దీంతో స్వామివారి ద్వాజారోహణం పూర్తయింది. ఆలయ పాలక మండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో సాగర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి, ఆర్డీవో రామారావు పాల్గొన్నారు.

మీడియా పాయింట్ ప్రారంభం

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రాత్రి అంజూరు శ్రీనివాసులు, ఈవో సాగర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై మీడియా పాయింట్ ప్రారంభించారు. 13 రోజులపాటు జరిగే శివరాత్రి ఉత్సవాల కవరేజీకి ఈ మీడియా పాయింట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కంప్యూటర్లతో పాటు, ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంచామని, పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, పలువురు పాత్రికేయులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బృందం ఆధ్వర్యంలో

ఉపాధి హామీ పనుల తనిఖీ



ప్రజాశక్తి- సోమల: మండలంలోని వల్లిగట్ల పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులను, వాటర్ షెడ్ పథకం కింద నిర్వహించిన పనులను కేంద్ర బందం మంగళవారం వచ్చి తనిఖీ నిర్వహించారు. కేంద్ర బందం పర్యటనపై విలేకరులకు ఉపాధి హామీ సిబ్బంది కానీ వాటర్‌షెడ్ అధికారులు కానీ సమాచారం ఇవ్వలేదు. కనీసం వారు వచ్చి వెళ్లిన తరువాత కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. అసలు కేంద్ర బందంలో ఎవరెవరు ఏ స్థాయి అధికారులు పాల్గొన్నారన్న సమాచారం కూడా లేకపోవడం ఎంతమేర నిధులు ఖర్చు చేసి పనులు చేపట్టారన్న విషయాన్ని తెలియపరచకపోవడం గమనార్హం. కాగా మండలంలో అమత్ సరోవర్ కింద చెరువుల నిర్మాణాన్ని మండలంలో ఫారం ఫండ్స్, రైతు పొలాలలో మామిడి మొక్కలు నాటడం, సరిహద్దు కంచెల ఏర్పాటు లాంటి పనులను ఉపాధి హామీ కింద చేపట్టారు. వాటర్‌షెడ్ కింద చెక్ డ్యాంల నిర్మాణం తదితర పనులను చేపట్టారు. వీటిని కేంద్ర బందానికి చూపించినట్లు సమాచారం. ఉపాధి హామీ వాటర్‌షెడ్ శాఖలకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు కేంద్ర బందం వెంట పాల్గొన్నారు.

ఎల్టీఈ ప్రభాకరన్ పై

తమిళ ప్రభుత్వం తన వైఖరిని తెలపాలి

ఆల్ ఇండియా యాంటీ టెర్రరిజం ఫ్రంట్ ఛైర్మన్

ప్రజాశక్తి- తిరుమల : ఎల్టీటీ ప్రభాకరన్‌పై తమిళనాడు ప్రభుత్వం స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని ఆల్ ఇండియా యాంటీ టెర్రరిజం ఫ్రంట్ చైర్మన్ మణీందర్ సింగ్ జీత్ బిట్టా డిమాండ్ చేశారు. మంగళవారం తిరుమలలోని పద్మావతి అతిథిగహంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభాకరన్ గురించి వార్త మొదటిసారి వింటున్నాననీ, ఢిల్లీ వరకూ ఈ వార్త ఇంకా చేరలేదని అన్నారు. ముందు తమిళనాడు ప్రభుత్వం స్టాండ్ దీనిపైన ఏంటో క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. వాళ్లు ప్రభాకరన్ వారసులుగా ఉండాలి అనుకుంటున్నారా లేదా తీవ్రవాదిని తీవ్రవాదిగానే చూడాలనుకుంటున్నారో చెప్పాలన్నారు. రాజీవ్‌గాంధీని చంపేసిన టెర్రరిస్టు భావజాలంతో అక్కడి నాయకులు రాజకీయాలు చేయాలనుకుంటే అది సరికాదన్నారు. తాను కేంద్ర ప్రభుత్వంలోని పెద్దల దష్టికి ఈవిషయాన్ని తీసుకెళ్తానని చెప్పారు. ఈలోగా దీనిపైన తమిళనాడు ప్రభుత్వం స్పందించాలని కోరారు. రాజీవ్ హత్యకేసులో దోషులను విడిచి పెట్టేశారనీ, అది కూడా కరెక్ట్ కాదనీ, ఉగ్రవాదులు, తీవ్రవాదులు ఎన్నేళ్లు శిక్ష అనుభవించినా వాళ్ల భావజాలంలో మార్పు రాదని అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో టెర్రరిజం తగ్గుముఖం పట్టిందన్నారు. ఏపీలో జగన్‌ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తోందనీ, విశాఖను రాజధానిగా నిర్ణయించడం మంచి పరిణామం అన్నారు. ఏపీ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీవైఈవో కృష్ణప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం బాలికల మరుగుదొడ్లను, మూత్రశాలలను పరిశుభ్రంగా ఉంచారా లేదా అని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ అన్నం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరిశీలించేందుకు వారిని పలు ప్రశ్నలు వేసి వారి వద్ద నుండి సమాధానాలను రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేశవ పిళ్లై, ప్రధానోపాధ్యాయురాలు శివరత్నమ్మ, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

చెరువుల వేలంలో పంచాయతీకి ఆదాయం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఎస్ నడింపల్లి పంచాయతీలోని 4 చెరువులకు మంగళవారం సచివాలయంలో సర్పంచ్ వెంకటరమణ, ఈఓఆర్డీ గఫూర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి సబిత వేలం నిర్వహించారు. గతేడాది రూ.42,000 ఆదాయం రాగా ఈ ఏడాది రూ.6,800 అధికంగా పలికి 48,800 ఆదాయం లభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలందారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

ప్రజాశక్తి-పుంగనూరు: మండలంలోని నెక్కుంది పంచాయతీ మొరంపల్లి గ్రామంలో 1 నుండి 8వ తరగతి వరకు పాఠశాల నడుస్తుంది. ఇందులో ప్రధానంగా నలుగురు టీచర్లు మాత్రమే కలరు. దీంతో అక్కడ విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు చదువు సక్రమంగా అందడం లేదని శ్రీనివాసులు, గ్రామంలోని మహిళలు మండల విద్యాశాఖ అధికారికి మంగళవారం సమస్యను తెలిపారు. గ్రామంలో విద్యార్థులు చదువు కోసం ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. మా పిల్లలు భవిష్యత్తులో డ్రాప్ అవుట్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. పాఠశాలకు సరిపోవు ఉపాధ్యాయులును ఏర్పాటు చేసి మా పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని కోరారు. సమస్యపై ఎంఈఓ స్పందించి కొత్తపల్లి నుండి ఒక టీచర్ను మొరంపల్లికి డిప్యుటేషన్ వేస్తున్నట్లు రేపటి నుండి హాజరవుతారని చెప్పారు. ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ ఉండాలని అలా ఉంటే పిల్లలు భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని ధోబి కాలనీలో కూడా మున్సిపల్ స్కూల్ నందు టీచర్ల కొరత కలదని ఎంఈఓకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, లీడర్ నాగవేణి, రత్నమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని ఎంపీడీవో ఎస్ విద్యావతి తెలిపారు. మంగళవారం పాలసముద్రం, తొట్టిగంద్రిగ గ్రామ సమీపంలో ఉన్న జగనన్న లేఔట్‌లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో ఎంపీడీవో ఎస్ విద్యావతి మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసి చాలా రోజులైనా ఇంకా నిర్మించకపోతే ఎట్లా అని అడిగారు. ఇళ్ల నిర్మాణ పనులు చేయుటకు ఇబ్బంది ఉంటే డ్వాక్రా సంఘాల ద్వారా నగదు ఇప్పిస్తామన్నారు. తక్కువ ధరకు సిమెంటు, ఉచితంగా ఇసుక ప్రభుత్వం అందిస్తున్నా ఇళ్ల పనులు మాత్రం జరగడంలేదని తెలిపారు. ఇకనైనా శ్రద్ధ వహించి ఇళ్లు మంజూరైన వారు త్వరగా నిర్మించుకోవాలని హెచ్చరించారు. జగనన్న లేఔట్‌లో ప్రభుత్వం సిసి రోడ్లు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నది వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సంఘమిత్రలు బాధ్యతగా పని చేయాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: సంఘమిత్రలు, వీవో లీడర్లు బాధ్యతగా పనిచేసి గ్రూప్‌లను ఏ గ్రేడ్‌లో ఉంచాలని ఐకెబిఎపియం పరిధి మస్తాన్ తెలిపారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో వివో, సంఘమిత్ర, సీసీలకు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎం ఫరీద్ మస్తాన్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ రుణాలను వంతుల ప్రకారం కట్టించాల్సిన బాధ్యత సంబంధిత సంఘమిత్రల పై ఉందన్నారు. శ్రీనిధి, ఉన్నతి రుణాలను కూడా సక్రమంగా కట్టించాలని తెలిపారు. తీసుకున్న రుణాలను కంతుల ప్రకారం సక్రమంగా కట్టిన డ్వాక్రా సంఘ సభ్యురాలికి శ్రీనిధి, ఉన్నతి తీసుకోని వారికి వడ్డీ లేని రుణం రూ.50 వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. వీటి ద్వారా పాడి పశవులను పట్టుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో సిసి చిరంజీవి, లోకనాథం, సంఘమిత్ర మురగయ్య, బాలయ్య, మంజుల, వీవో లీడర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలి



ప్రజాశక్తి-రొంపిచెర్ల: మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరపాలని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ గుంటూరు రామకృష్ణ శాస్త్రి హెచ్చరించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్ మరియు డిపో ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు మంగళవా రం ఆయన రొంపిచెర్లలో గల రెండు మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. మద్యం షాపులో పనిచేస్తున్న సిబ్బంది మద్యం అమ్మకాలు జరిపే ముందు బాటిల్స్, స్టిక్కర్లను స్కాన్ చేసి ఇవ్వాలని సూచించారు. దీంతో పాటు ప్రతిరోజూ అమ్మకాలు జరిపిన పైకాన్ని తప్పనిసరిగా మరుసటి రోజు ప్రభుత్వానికి బ్యాంకులకు సకాలంలో వెళ్లి చలానా రూపంలో జమ చేయాలన్నారు. రాత్రి సమయాలలో కాపలా దారులు ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని, ఏదో ఒక సమయంలో తాను మరియు తమ సీఐ లక్ష్మణరావు గస్తీకి వచ్చినప్పుడు హాజరుగా లేకుంటే విధుల నుంచి తొలగిస్తామన్నారు. అనంతరం షాపుల్లో నిల్వ ఉన్న స్టాకును, రికార్డులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో డిపో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కానిస్టేబుల్ లోకనాథం మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

నేటి నుండి మొగిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: నేటి నుండి మండలంలోని మొగిలి గ్రామంలో స్వయంభుగా వెలసియుండు శ్రీ కామాక్షి సమేత మొగిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజులు తెలిపారు. బుధవారం సాయంత్రం మూషిక వాహనంపై వినాయక వచ్చా కార్యక్రమంతో ప్రారంభిస్తామని, గురువారం అంకురార్పణం, ధ్వజారోహణంతో మహాశివరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతాయని, 18న మహాశివరాత్రి, 21న కళ్యాణోత్సవం, 22న బ్రహ్మ రథోత్సవం కార్యక్రమాలు జరుగునని తెలిపారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎగువ రాగి మాను పెంట గ్రామ పరిధిలోని ఇటుకల బట్టీలో పనిచేస్తున్న విద్యార్థులను బడిలో చేర్చే కార్యక్రమం జరిగింది. ముందుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి గ్రామాల్లో ర్యాలీ కార్యక్రమం జరిగింది. అనంతరం గ్రామంలో నడిబొడ్డులో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, ఆరు సంవత్సరాలు దాటిన 14 సంవత్సరాల లోపు వారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు సుమతి, మమత, ఉపాధ్యాయులు సురేష్, మురగయ్య, బాబు నాయుడు, పద్మజ, సిఆర్‌పిలు విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, ఆరోగ్య కార్యకర్త, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమల: బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఆశయంతో మండల విద్యాశాఖ వారిచే బస్టాండ్ కూడలిలో విద్యార్థులతో మంగళవార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, నారాయణ, అస్లాం, సోమశేఖర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో బడిబయట పిల్లల సర్వే



కార్యక్రమంలో భాగంగా కీలపల్లి గ్రామ సచివాలయం మరియు పత్తికొండ గ్రామ సచివాలయం పరిధిలో గల పాఠశాలలో చదువుతూ మధ్యలో బడి మానేసిన పిల్లల వివరాలు సేకరించి కీలపల్లి, పొన్నామాకులపల్లి, పత్తికొండ, అటుకురాళ్లపల్లి గ్రామాలలో 8 మంది పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, నాడు -నేడు అనేక సౌకర్యాలు గురించి వివరించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. పత్తికొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 7వ తరగతి చదువుతూ రెండు నెలలుగా బడికి రాలేదు. వారిలో ఒక్కరిని మంగళవారం మోటివేషన్ చేసి తిరిగి పాఠశాలలో చేర్పించారు. పత్తికొండ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ రెడ్డి విద్యార్థికి చదువు ప్రాముఖ్యతను తెలిపి, విద్యాసామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో పొన్నామాకులపల్లి జడ్పీహెచ్ఎస్ సిఆర్‌సి హెచ్‌ఎం చంద్రిక, కీలపల్లి సచివాలయం వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సౌజన్య, మహిళా పోలీస్ హరిప్రియ, పత్తికొండ గ్రామ సచివాలయం వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వేణుగోపాల్, మహిళా పోలీసు ప్రసన్న, పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్ నరేష్, గ్రామ వాలంటీర్లు మరియు సిఆర్‌పి వెంకటాచలపతి పాల్గొన్నారు.

పులిచెర్ల: బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓ సిద్ధరామయ్య తెలిపారు. పులిచెర్ల ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఓఎస్సీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బడికి సక్రమంగా హాజరుకాని పిల్లలు, బడి బయట పిల్లలను వెంటనే గుర్తించాలన్నారు. బడి బయట పిల్లలను గుర్తించడంలో గ్రామ వాలంటీర్లు, గ్రామ సమాఖ్య సభ్యురాలు, విద్యా సహాయకులు ముఖ్య పాత్ర వహించాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, హెచ్‌ఎంలు, మండల సమాఖ్య మహిళలు, వాలంటీర్లు కమిటీలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండల్ టీమ్ మరియు హెబిటేషన్ టీమ్ వేర్వేరుగా ఏర్పాటు చేసి పూర్తిస్థాయి సర్వే నిర్వహిస్తామన్నారు. మండల, గ్రామ టీమ్ ల పర్యవేక్షణలో బడి బయట చిన్నారులను గుర్తిస్తామని తెలిపారు.

ప్రయాణికుల సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ విఫలం

ప్రజాశక్తి-పలమనేరు: ప్రయాణికుల సమస్యల పరిష్కారంలో పలమనేరు డిపో ఆర్టీసీ అధికారులు విఫలమైనట్లు పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు వాపోయారు. అందులో భాగంగా ముందు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలమనేరు డిపో నుండి పలు నగరాలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడిచేవి కానీ ప్రస్తుతం పల్లె వెలుగు బస్సులు మాత్రం మిగిలి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు సింహభాగం పక్క డిపోలకు తరలిపోయాయని తెలిపారు. అలాగే పలమనేరు నుండి తిరుపతి రుయా హాస్పిటల్, వేలూరు సీఎంసీ చికిత్స కొరకు వెళ్ళుటకు ఉదయం 5 గంటలకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ఉండేవని వాటిని కూడా రద్దు చేయడం బాధాకరమన్నారు. బెంగళూరు, హైదరాబాదు, విజయవాడ వెళ్ళుటకు బస్సు సర్వీసులు లేవని కానీ కుప్పం, తెలంగాణ నుండి, ప్రైవేట్ సర్వీసులు పలమనేరు నుండి నడుపుతున్నారని కానీ ఇంతకుముందు ఈ సర్వీసులు పలమనేరు డిపో నుండి నడిచేవని గుర్తు చేశారు. పలమనేరు డిపోకు మాత్రం నష్టాలు బాటలో పయనిస్తుందని ఇతర ఆర్టీసీ డిపోలకు ప్రవేట్ సర్వీసులు మాత్రం లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. రోజురోజుకు పలమనేరు ఏపీఎస్ఆర్టీసీని నిర్వీర్యం



చేస్తున్నారని శివరాత్రి తరువాత కావాల్సిన బస్ సర్వీసులు నడపని ఎడల పలమనేరు పరిరక్షణ సమితి ద్వారా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఆర్టీసీకి సంబంధిత అధికారులకు మెయిల్, వాట్సాప్ ద్వారా పంపే ఉద్యమాన్ని ప్రారంభిస్తామన్నారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్కు నెమరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, జాయింట్ సెక్రెటరీ దేవరాజులు, దొరస్వామి, సన్నీరాజు, బాబునాయుడు, నారాయణప్ప, రామచంద్ర, సుకుమార్, సంపంగి, సుబ్రహ్మణ్యం, గుణశేఖర్, మురళి దవనముని, వెంకటేశు, సాంబయ్య, రమణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-పుంగనూరు: పట్టణంలోని ఎన్ఎస్ పేట జోగిండ్లులో ఉన్న ఇళ్లు కోల్పోయిన బాధితులకు పట్టాలు పంపిణీ చేసున్నామని రాష్ట్ర వైసీపీ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి చెప్పారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వారికి మంగళవారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు వీరికి పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. పట్టణ ప్రజల కోరిక మేరకే పుంగమ్మ చెరువు కట్టపైన పార్కు మరియు ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఆక్రమణ ప్రాంతంలో ఉన్న ఇళ్లను తొలగించడం జరిగిందన్నారు. దీనిని రాజకీయ పార్టీలు రాజకీయం చేస్తూ మాట్లాడుతున్నారని వారు వీటన్నిటినీ గుర్తించాలన్నారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకుంటుంది అన్నారు. ప్రభుత్వ శభారం డిగ్రీ కళాశాల వెనుక వైపు వీరికి 16 కుటుంబాలకు



ఇంటి పట్టాలు మంజూరు చేశామని అలాగే గహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకోవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అలీం భాష, కమిషనర్ నరసింహ ప్రసాద్, రాష్ట్ర జానపద కళల అభివద్ధి ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అమ్ము తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహితపై అవగాహన

ప్రజాశక్తి-గుడుపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో మంగళవారం నాడు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత దిశగా ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు వాటి నివారణ గురించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వర్సిటీ మెయిన్ గేటు నుండి రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డితో పాటు విద్యార్థినీ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ర్యాలీగా శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో అగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సిగరెట్లు, మందు వంటివి ఫ్యాషన్ కోసం అలవాటు చేసుకోకూడదని అన్నారు. ఒక్కసారి అటవాటు చేసుకుంటే వాటికి బానిసకు గురై తీవ్ర దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మనిషి ఆరోగ్యానికి తన సంపాదనలో 25 శాతం ఖర్చు పెడతారని అదే ప్రభుత్వాలు వాటిని బ్యాన్ చేస్తే ఇంకా మేలు చేసినట్లవుతుందన్నారు. సిగరెట్లు, మందుతో పాటు సెల్ ఫోన్లు ఎక్కువగా వాడకం కూడా ప్రమాదమే అని హెచ్చరించారు. డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వి.లోకనాథం మాట్లాడుతూ... డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా మనమందరం ఒక చేయి వేసి మన చుట్టుపక్కల ఉన్న వారికి డ్రగ్స్‌తో కలిగే నష్టాలు, వ్యాధులు, తీవ్ర పరిణామాలను గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ మారకద్రవ్యాల మత్తులో ఏవైనా చేస్తారని వీటికి ఎట్టి పరిస్థితుల్లోను తాకరాదని పిలుపునిచ్చారు. ముఖ్య వక్తగా పాల్గొన్న ఆచార్య డి.శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వల్ల మనకు శరీరంలో భౌతికంగా, మానసికంగా మార్పులు తీసుకు వస్తుందన్నారు. మొదట స్నేహితులతో కలిసి సరదాగా ప్రారంభించి అవి మాదక ద్రవ్యాల వాడకం వరకు వెళ్తుందని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యాలను పెంపొందించడానికి అనేక మార్గాలను మనకు సూచిస్తున్నారని, ఆచరణలో తెస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు ఏకలక్ష్యంతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారన్నారు. ప్రేమ మోజులో పడి భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని అన్నారు. సిగరెట్లు, ఆల్కహాల్ జోలికి పోకపోతే చక్కటి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం పుల్వామా దాడి ఘటనలో 40 మంది జవాన్లు వీర మరణం చెందిన చీకటి రోజు కావడంతో వారి మతికి రెండు నిముషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య యశోద, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.యం.హరికృష్ణ, డా.బి.శ్రీనివాస్, డా.శోభారాణి, డా.ఎ.కిషోర్, బి.ఎన్.కళావతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సైకిల్ తొక్కడంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-సోమల: నిత్య ఆరోగ్యానికి సైకిల్ తొక్కడం శ్రేయస్కరమని మండలంలోని పెద్ద ఉప్పరపల్లి, సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది వైద్యాధికారులు తెలిపారు. మంగళవారం క్యాన్సర్ వ్యాధిని అరికడదాం ప్రతి రోజూ సైకిల్ తొక్కి ఆరోగ్యంగా ఉందాం అంటూ విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రమ్యశ్రీ, వైద్య సిబ్బంది రహీమా, చిన్నప్ప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. శారీరక శ్రమతో ఆరోగ్యంగా ఉంటారని చెరుకువారిపల్లి వైద్యాధికారిణి గిరీష రెడ్డి తెలిపారు. సదుంలో విద్యార్థులు, ప్రజలు, వైద్య సిబ్బంది కలిసి సైకిళ్లపై ర్యాలీ నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్లు నీలకంఠ, ఉదయ భాస్కర్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయులు అధ్యక్షతన ఆయుష్మాన్ భారత్ సైక్లోథాన్ ఈవెంట్లో సైకిల్ ఫర్ హెల్త్ అనే కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ సైక్లోథాన్ ఈవెంట్లో సైకిల్ ఫర్ హెల్త్ అనే దీన్ని యొక్క ముఖ్య ఉద్దేశము సైక్లింగ్ వలన శారీరక దృఢత్వంగా.. మానసికంగా, ఉల్లాసంగా ఉండి ఒత్తిడిని జయిస్తారన్నారు.

పెద్దపంజాణి: విద్యార్థులు సైకిల్ చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మండల విద్యాధికారిని హేమలత అన్నారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ వారి ఆదేశానుసారం ఫిబ్రవరి 14వ తారీఖున మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మెగా సైకిలింగ్ ఈవెంట్‌ను పెద్ద వెలగటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కొళత్తూరు సర్పంచ్ రవికుమార్ ఆధ్వర్యంలో నేలపల్లి పాఠశాలలో సైక్లింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి,పెద్దపంజాణి, రాయలపేట,వైద్య ఆరోగ్యశాఖ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ,సీఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పులిచెర్ల: మెగా సైక్లింగ్‌తో ఆరోగ్యం సాధ్యమని ఎస్సై రవిప్రకాష్ రెడ్డి, ఎంఈఓ సిద్ధరామయ్య, ప్రభుత్వ వైద్యాధికారిణి జానకిరావు, హెచ్‌ఎం పోకల తాతయ్య తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండు కూడలి వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బందితో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైక్లింగ్ పై దష్టి పెడితే ఆరోగ్యం మీ సొంతమన్నారు.

రొంపిచెర్ల: ప్రాథమిక అరోగ్య కేంద్రం రొంపిచెర్ల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రాజా, డాక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో రొంపిచెర్ల బాలుర మరియు బాలికల హైస్కూలులో మంగళవారం మహా సైక్లింగ్ ఈవెంట్ నిర్వహించారు.

23న కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఈనెల 23న మొగిలి వెంకటగిరి అండారెడ్డిపల్లి గ్రామంలో ఓపెన్ టు ఆల్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏఆర్‌పి యూత్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి రూ.11,116 లు, రెండవ బహుమతి వెంకటాద్రి రూ.5,116 లు, మూడవ బహుమతి సందీప్ రూ.3,116 లు అందిస్తారన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 23 వ తేదీ సాయంత్రం 4 గం॥ల లోపు ఎంట్రీ ఫీజు రూ.500 లు చెల్లించి టీం పేరును నమోదు చేసుకోవాలన్నారు. సాయంత్రం 5 గం॥ల నుండి కబడ్డీ పోటీలు నిర్వహించబడునని, ఆటలో అంపైర్లదే తుది నిర్ణయం అన్నారు. పూర్తి సమాచారం కోసం 9398401735, 8555041099, 9392668344 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

గడ్డివామి దగ్ధం


ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరు అగ్నిమాపక శాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపిన వివరాల మేరకు.. పట్టణానికి సమీపంలో మేలుమదొడ్డి మాగాండ్లపల్లె రోడ్డు వద్ద అంజాద్ వారి నివాస గృహాలకు ఆనుకుని ఉన్న పొలాల వద్ద ఎండిగడ్డి పై గుర్తు తెలియని వ్యక్తుల కారణంగా ప్రమాదం జరిగింది. సమాచారం అందడంతో ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. సిబ్బంది సుమన్, లోకేష్ రెడ్డి, వెంకటరమణలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ప్రజాశక్తి-క్యాంపస్: మారుతున్న వాతావరణ పరిస్థితులు భూమి మనుగడకు ప్రమాదంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలని ఎస్వీ యూనివర్సిటీ తిరుపతి మాజీ ఉపకులపతి ఆచార్య రాళ్లపల్లి రామామూర్తి పిలుపునిచ్చారు. సమాజాన్ని ఉద్ధరించడానికి గొప్ప గొప్ప పనులు చేయాల్సిన పనిలేదని కేవలం ఒక మొక్క నాటినా చాలని తుడా సెక్రటరీ లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో 103 మంది జిల్లా సమన్వయకర్తలు, క్లస్టర్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారని స్టేట్ కోఆర్డినేటర్ నీలకంఠయ్య తెలిపారు. శిక్షణ పొందిన కోఆర్డినేటర్స్ తమ జిల్లాలలోని గ్రీన్ టీచర్స్‌కి శిక్షణ ఇచ్చి విద్యార్థులలో పర్యావరణ స్పహను పెంచడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. రీజినల్ సైన్స్ సెంటర్ బోర్డు మెంబర్ విశ్వనాథరెడ్డి పాల్గొని మొక్కలు నాటడం మన ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా సమన్వయ కర్త హరి శంకర్, కల్పన, సత్య, జయకర్ పాల్గొన్నారు.

వెట్టి చాకిరిని నిర్మూలించాలి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: బలహీన వర్గాల శ్రమను దోపిడీ చేయకుండా నిర్మూలించడానికి వెట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని 1976 లో రూపొందించబడిందని పుత్తూరు న్యాయవాది రాజేష్ అన్నారు. వెట్టి చాకిరి నిర్మూలన వారోత్సవాలలో భాగంగా మండల న్యాయ సేవ అధికారి సంస్థ పుత్తూరు , కార్మికశాఖ కార్మికులకు చట్టాలపై స్విదా స్పిన్నింగ్‌మిల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మిల్ మేనేజర్ మదన్, కార్మికులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాబ్స్ వినియోగంపై అవగాహన అవసరం



ప్రజాశక్తి-పలమనేరు: మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల బైజుస్ ట్యాబ్స్ వర్కింగ్ కండిషన్, విద్యార్థుల ట్యాబ్స్ వినియోగం గురించి బైజుస్ ట్యాబ్స్ స్టేట్ టీమ్ మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా అధికారులు మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో స్థానిక బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యార్థులు ప్రతి ఒక్కరూ ట్యాబ్స్ వినియోగించి పర్సెంటేజ్ పెంచాలని, అలాగే అందులో ప్రాక్టీస్ ఎగ్జామ్స్ రాయాలని తెలియజేశారు. ఏ టాబ్స్ అయినా సమస్య ఉంటే డిస్ట్రిక్ట్ ఆఫీస్‌లో మార్చుకోవాలని, విద్యార్థులకు ఇవ్వగా మిగిలిన ట్యాబ్ లను ఎంఆర్‌సి కి అప్పజెప్పాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈఓ లీలా రాణి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-పుంగనూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతామని పుంగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకరయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు శివరాత్రి కి ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు. మహాశివరాత్రి రోజున నియోజకవర్గంలో గల శైవ క్షేత్రాలకు 29 బస్సులు ప్రత్యేకంగా నడుపుతామని తెలిపారు. 18 నుండి 21 వరకు ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయని తెలిపారు. సోమల, పెద్ద ఉప్పరపల్లి, దుర్గమ్మ కొండకు 10 బస్సులు, పుంగనూరు నుండి అగస్త్యేశ్వరకొండకు15 బస్సులు, చౌడేపల్లి నుండి అగస్త్యేశ్వర కొండకు నాలుగు బస్సులు నడుపుతామన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-గంగవరం: అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ వారు హైదరాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించిన అన్వేషణ్ ప్రాజెక్ట్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కార్యక్రమంలో గంగవరం మండలం మదర్ తెరిసా కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు కళాశాల అకాడమీ అధికారి రాజేందర్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం కళాశాలలో జాతీయ స్థాయిలో 5వ ర్యాంకు, జోనల్ స్థాయిలో రెండవ స్థానం సంపాదించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదును అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీంద్రబాబు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల భూమిని పరిరక్షించండి

ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ ఆరేళ్ల జయప్ప మంగళవారం మండల ఉప తహశీల్దార్ కౌలేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల పడమర భాగంలోని సర్వేనెంబర్ 577 లోని 11 సెంట్ల భూమి అన్యాక్రాంతం అవుతుందన్నారు. పాఠశాలకు సంబంధించిన భూమిని పరిరక్షించాలని రెవిన్యూ అధికారులను కోరారు.

19న జాతీయ తెలుగు రచయితల సదస్సు

ప్రజాశక్తి-పలమనేరు: ఈనెల 19వ తేదీ తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జాతీయ తెలుగు రచయితల సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు తెలిపారు. రానున్న అంతర్జాతీయ మాతభాషా దినోత్సవంను పురస్కరించుకుని ముందస్తుగా కళామందిరంలో జరిగే ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి 100 మంది రచయితలు, కవులు పాల్గొంటున్నట్లు తెలిపారు. తెలుగు భాషా రక్షణకు మీరేం చేయగలరు అనే అంశం మీద చర్చించనున్నట్లు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు చర్చ జరుగుతుందన్నారు. అనంతరం పాల్గొన్న రచయితలు అందరికీ చిరు సత్కారం చేయనున్నట్లు తెలిపారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల సత్తా



ప్రజాశక్తి-పెద్దపంజాణి: 2023 జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో మదర్ తెరిసా సీబీఎస్ఈ విద్యార్థులు విజయం సాధించినట్లు ఆ విద్యాసంస్థల అధినేత రవీంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ 9వ జాతీయస్థాయి కరాటే పోటీలు కర్ణాటక రాష్ట్రంలోని గౌరిబిదనూరులో జరిగాయని, ఈ పోటీల్లో 52 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీల్లో 32 మంది విద్యార్థులు మొదటి స్థానాలు, మిగిలిన వారు ద్వితీయ, తతీయ స్థానాలు గెలుపొందారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ఓరల్ ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ శ్రేయ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇలాంటి మరెన్నో ఆటల పోటీ కార్యక్రమాల్లో పాల్గొనాలని తద్వారా గెలుపు ఓటములను సమానంగా చూడటం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ డాక్టర్ వై.మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుల్ రాజ్, ఉపాధ్యాయ బందము, పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అనారోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులచే నినాదాలతో పురవీధులలో ర్యాలీ చేయించి ప్రజలను చైతన్యవంతులను చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం ఆజాది కా అమత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంఎల్‌హెచ్‌పి హుమాసాగరి తెలిపారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ పరిధిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం (హెల్త్ మేళా) లో 'సైకిల్ ఫర్ హెల్త్' అనే నినాదంతో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు గీత,బుజ్జి ఉపాధ్యాయులు మునిరత్నం, కమలనాభాన్, మస్తాన్, విజయలక్ష్మి, జి.భ్రమరాంబ జ్యోత్స్న, జి.శ్యామల తదితరులు పాల్గొన్నారు.